తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org


వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల

ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్

మహబూబాబాద్

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08




## వార్డు అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించండి

- ఆర్ఐలు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లతో పన్ను వసూళ్ల పై బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ సమీక్ష

వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 18(జనంసాక్షి): ఇటీవల వార్డు అధికారులుగా బాధ్యతలు చేపట్టిన అధికారులు సమర్థవంతం గా విధులు నిర్వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో పన్ను వసూళ్ల పై ఆర్ఐ లు వార్డు అధికారులు బిల్ కలెక్టర్ లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల 27 మంది వార్డు అధికారులు రిలీవ్ కావడంతో కొత్త గా 27 మందిని వార్డు అధికారులుగా మిగతా 9లో..

## భూపాలపల్లిని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): భూపాలపల్లిని పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ దసరా పండుగల ఏర్పాట్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణ, స్వచ్ఛ వాహనాలను జిపిఎస్ ట్రాక్టర్ ద్వారా పర్యవేక్షణ, సిబ్బంది సమయపాలన, ఖాళీ ఇంటి స్థలాలు పరిశుభ్రంగా ఉంచడం, వన మహోత్సవంలో ప్రతి ఇంటికి 6 మొక్కల పంపిణీ, ప్రధాన రహదారి డివైడర్ లో మొక్కల సంరక్షణ, వ్యర్థాల నుండి వర్మీ తయారు, చిన్నారుల పార్కు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పక ప్రతి ఇంటి నుండి వ్యర్థాల సేకరణ జరగాలని వార్డు అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక ఫోకస్ చేయాలని సూచించారు. వార్డు అధికారులు నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రీ సైక్లింగ్ వస్తువుల విక్రయాలు, తడి చెత్తను వర్మీ తయారు చేసి మొక్కలకు వినియోగించడం, విక్రయాల ద్వారా ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డివైడర్ లో నాటిన మొక్కలు వంగిపోకుండా సపోర్ట్ గా కర్రలు పెట్టాలని అన్నారు. వన మహోత్సవంలో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేయాలని, పంపిణీ వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. ఖాళీగానున్న ఇంటి స్థలాలు పరిశుభ్రం చేయాల్సిన బాధ్యత స్థల యజమానులదేనని అలాంటి స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని, నిర్దేశించిన సమయంలో పరిశుభ్రం చేయకపోతే మున్సిపాలిటీ నుండి పరిశుభ్రం చేపించి జరిమానా విధించాలని స్పష్టం చేశారు. దుకాణాల ముందు వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని, వ్యర్థాలు వేస్తే జరిమానా విధించాలని తెలిపారు. మాంసాహార దుకాణాల నుండి వ్యర్థాలు ఆరుబయట వేయకుండా అవగాహన కల్పించాలని, రహదారుల వెంబడి, ఆరుబయట వేస్తే జరిమానా విధించాలని ఆదేశించారు. వ్యర్థాలు వేస్తున్న ప్రాంతాలను గుర్తించి వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగతా 9లో..

## వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు కార్యాచరణ పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- జిల్లా వ్యాప్తంగా 260 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి..




వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 18(జనంసాక్షి): వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ 2025-26 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నదం కావాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఈ సంవత్సరంలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, సుమారు 260 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లినర్లు, డ్రైయ్యర్ లు, త్రాగునీరు , టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ సీజన్లో ఏ గ్రేడ్ రకం క్వింటాలు ధాన్యానికి రూ.2389, కామన్ రకానికి రూ.2369 ప్రభుత్వం ధర నిర్ణయించిందని సన్నరకం ధాన్యానికి ప్రోత్సాహకం ఇస్తున్నందున అన్ని కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం గుర్తింపు కోసం గ్రెయిన్ కాలిఫర్స్(డయల్ మైక్రోమీటర్) అందుబాటులో ఉంచాలన్నారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం గుర్తింపులో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వ్యవసాయ అధికారుల నివేదిక ఆదారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని, ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీలు నిర్వహించి సీల్స్ పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో పండించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు సౌకర్యం కల్పించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ధాన్యం నిలువ చేయడానికి అనుకూల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఎంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా, ట్రాక్ షీట్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేసే విధంగా తగు సూచనలతో కూడిన కరపత్రాలను, ఫ్లెక్సీలను , గ్రామాలలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమాలకు, తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం రాసులను వేరు వేరుగా నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జులకు కొనుగోలు ప్రక్రియపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, డిఎం సురేఖా, డిఆర్డీఓ రామిరెడ్డి , డిసి ఓ నీరజ, డిఎఓ అనురాధ, జిల్లా రవాణా అధికారి శోభన్, జిల్లా తునికల కొలతల అధికారి, రైస్ మిల్లర్లు అసోసియేషన్ ప్రతినిధులు, రవాణా గుత్తేదారులు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని డైలీవేజ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి

- పెండింగ్ వేతనాలు చెల్లించాలి
- జీవో నెంబర్ 64 ను ఎత్తివేయాలి
- సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్

ఏటూరునాగారం, సెప్టెంబర్ 18(జనంసాక్షి) : ములుగు వద్ద బస్సు ప్రమాదంలో మరణించిన గగులోతు శ్రీను కు నిరవధిక సమ్మె సందర్భంగా తన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఏడో రోజు నిరవధిక సమ్మె సందర్భంగా వర్కర్లు కళ్ళకు నల్ల రిబ్బన్స్ తో కంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్, ఉపాధ్యక్షుడు మడే రవి సంఘీభావం తెలియజేశారు. అనంతరం దావూద్, రవి మాట్లాడుతూ 2014లో తీసుకొచ్చిన జీవో 212 జీవో ప్రకారం ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన వారికి పర్మినెంట్ చేయాలని జీవోను అమలు చేయకుండా కొత్తగా గత ప్రభుత్వం తీసుకొచ్చి జీవో నెంబర్ 64 ను అమలు చేస్తానంటే నెల జీతంలో జీవో 64 ప్రకారం సగం జీతం తగ్గే అవకాశాలు ఉన్నాయని టైం స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, జీవో ప్రకారం పర్మినెంట్ చేయాలని ఒకవైపు వర్కర్లు గగ్గోలు పెడతా ఉంటే ఉన్న జీతంలో తగ్గించాలని చూడడం దుర్మార్గం అన్నారు. నల్లగొండ లో 20 మంది మిగతా 9లో..

# గంగారాంలో వైద్య శిబిరం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 18, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గంగారాం గ్రామంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఎల్హెచ్పి సౌమ్య మాట్లాడుతూ వైరల్ జ్వరాలు, డెంగీ, మలేరియా లాంటి జ్వరాలు ప్రబల కుండా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సురక్షితమైన నీటినే సేవించాలన్నారు. నీరు వేడి చేసి చల్లార్చి, వడకట్టిన తర్వాతే తాగాలన్నారు. పోషకాలు ఉన్న ఆహారం తీసుకొని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం బుచ్చమ్మ, ఆశా కార్యకర్త విజయ పాల్గొన్నారు.

## కుక్కలు కోతులు బెడద నుండి రక్షించండి



**బైంసా, సెప్టెంబర్18, (జనంసాక్షి):** బైంసా పట్టణంలోని కిసాన్ గల్లీలో కుక్కలు కోతుల బెడద నుండి రక్షించి,వాటిపై పకడ్బందీ చర్యలు తీసుకో వాలని గురువారం కిసాన్ గల్లి మహిళలు మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్‌కి వినతి పత్రం అందించారు. కాలనీలలో తిరగాలంటే ఊర కుక్కల బెడదతో భయంగా ఉందని ఇప్పటికే పలువురు స్కూల్ పిల్లలకు, మహిళలకు కుక్కలు కాటేసేయని, కోతులు సైతం ఇండ్లలో చొరబడి వీర విహారం చేస్తున్నాయని కమిషనర్ కి తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ తొందర్లోని తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్18,(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును నిర్మల్ జిల్లా ట్రస్మా సంఘం కి చెందిన సభ్యులు శ్యామ్ ప్రకాష్, ముజీబ్ కద్రి లను అందుకున్నారు.ఈ సందర్భంగా ట్రస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ వారిని ట్రస్మా సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ట్రాస్మా సభ్యులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ టౌన్ ప్రెసిడెంట్. అయ్యన్నగారి శ్రీధర్ ట్రస్మా ఉపాధ్యక్షులు అబ్బాస్, స్టేట్ ఈసి మెంబెర్ షబ్బీర్ లు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి యూత్ సభ్యులు సహాయం

**సారంగాపూర్,సెప్టెంబర్18(జనంసాక్షి):** సారంగాపూర్ మండలం ఆలూరు గ్రామంలో ఒక పెద కుటుంబానికి కల్లూరు గ్రామం యూత్ సభ్యులు నిత్యావసర సరుకులు అందజేశారు, యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి రోజు ఉట్టి కొట్టె కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ జమ చేసిన డబ్బులతో ఒక పెద కుటంబానికి నిత్యావసర సరుకులు అందజేసారు,ఈ కార్యక్రమంలో రాము,రవి,దేవేందర్, ప్రవీణ్, సాగర్, రవి, రాములు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో గులాబీ జెండా రెపరెపలాడాలి

- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న
- బిఆర్ఎస్ లింగగిరి నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** మండలంలోని లింగగిరి గ్రామంలో బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నికలను గురువారం నిర్వహించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షులుగా మెడబోయిన కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గట్టు విష్ణు, ప్రధాన కార్యదర్శిగా అనుముల అశోక్, ఉపాధ్యక్షులుగా రాకం వేణు, అధికార ప్రతినిధిగా పరకాల రాజన్న, కార్యదర్శిగా జంగిలి శ్రీకాంత్, ప్రచార కార్యదర్శిగా కనుకుల అనిల్, సహాయ కార్యదర్శిగా సప్పడి శ్యామ్, కోశాధికారిగా నాంపల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా మాదారపు నరసన్న, గట్టు శ్రీను, కనుకుల శ్రీను, వన్నెల సతీష్, కాగితోజు వీరన్న, లింగగిరి యూత్ అధ్యక్షులుగా ఎడంపాక నవీన్ (చక్రి)ని నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెన్నారావుపేట మండలంలోని గ్రామాలలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా రెపరె పలాడే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కా అశోక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్, జున్నతుల మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ హంస విజయరా మరాజు, మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్, మండల నాయకులు ములుక సాంబయ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, యూత్ కార్యదర్శి దాసరి రామ్ పటేల్, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 18(జనంసాక్షి):** అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి కోరారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువ సంఘం (1033/77) కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం అధ్యక్షతన చెన్నారావుపేట మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా (వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్) జిల్లాల పరిధిలో ఈనెల 21వ తేదీన ఆదివారం హనుమకొండలో జరిగే ఆవిర్భావ దినోత్సవానికి ఆయా జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర శాఖ ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఆయా శాఖలలో అనేక ఉత్తమ సేవలు అందించిన సభ్యులకు సన్మానం, ప్రతిభ పురస్కారాలు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల అసోసియేషన్ లీగల్ అథారిటీ నర్సంపేట డివిజన్ ఇంచార్జ్ అధ్యక్షుడు నర్మెట్ట యాదగిరి, డివిజన్ కన్వీనర్ సాధు నర్సింగరావు, మానవ హక్కుల ఫోరం మండల అదక్షురాలు గంగిడి కవిత, మండల సమైక్య అధ్యక్షురాలు దొడ్డ వెంకటలక్ష్మి, కోశాధికారి మేడి మాధవి, మానవ హక్కుల ఫోరం మండల కన్వీనర్ చింత మంజుల, చెక్క సుజాత, సురేష్, విజేందర్, ఉమ, బొమ్మ కంటి రాజు, మంద చిన్ను, మంద విజయ్, మొలుగూరి స్వామి, మంద శ్వామి, తుమ్మలపల్లి అనిల్, పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయండి




**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు,లాభాల వాట కొరకై నేడు జరిపే జిఎం కార్యాలయ ముట్టడిలో పెద్ద ఎత్తున సింగరేణి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు,వెజ్ బోర్డ్ శాశ్వత సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య,డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య,శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా ఆర్కే 7,ఎస్ఆర్పి3 గనులలో గురువారం ఏర్పాటు చేసిన ద్వారా సమావేశంలో కోరారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ప్రతి సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించి కార్మికులకు ఇచ్చే లాభాల వాటాను బోర్డు సమావేశం జరిగి నెల రోజుల కాలం దాట దసరా పండుగ సమీపిస్తున్న నేటి వరకు సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించకుండా కాలయాపన చేయడంలో ఆంతర్యం ఏముందని,స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్లపై ఆరు నెలలు గడుస్తున్నా నేటి వరకు సర్కులర్లు జారీ చేయకపోవడం యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నట్లేనని పేర్కొన్నారు.యాజమాన్యం వెంటనే సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించి 35 శాతం లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య,జిఎం కమిటీ చర్చల ప్రతినిధి సంపత్,ఫిట్ కార్యదర్శిలు మురళి చౌదరి,మారపల్లి సారయ్య,నాయకులు జాడి రాజ్ కుమార్,తౌటం మల్లేష్, పవన్,ఆడేపు సురేష్,మోహన్, శ్రీనివాస్,వంశీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## యశోదలో రోబోటిక్ సర్జరీలు

### డా.బిజె రాజేష్

**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్18,(జనంసాక్షి):** హైదరాబాద్ యశోద ఆసుపత్రులలో మెదడుకు రోబోటిక్ సర్జరీ సైతం చేస్తున్నామని న్యూరో సర్జన్ డాక్టర్ బి.జే రాజేష్ అన్నారు. గురువారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో న్యూరో సమస్యలపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల నుంచి యశోద హాస్పిటల్ లో క్రిటికల్ బ్రెయిన్ , వెన్నుముక సంబంధించిన సర్జరీలు చేస్తున్నామన్నారు. నిర్మల్ ప్రాంతానికి చెందిన మహిళ మెదడులో ఉన్న కంతి కి ఆపరేషన్ నిర్వహించామన్నారు. అలాగే శ్రీనివాస్ అనే వ్యక్తికి వెన్నుముక ఆపరేషన్ నిర్వహించగా.. వీరిద్దరూ ప్రస్తుతం పూర్తిగా కోల్కొని ,మామూలు స్థితికి చేరుకు న్నారని పేర్కొన్నారు. యశోదలో ఎన్నో సంవత్సరాలు అనుభవం కలిగిన న్యూరో సర్జన్స్ ఉన్నారని చెప్పారు. రోబోటిక్ టెక్నాలజీ ఉపయోగించి శాస్త్ర చికిత్సలు సైతం నిర్వహిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల మెదడుకు తీవ్రమైన గాయాలు ఏర్పడిన సందర్భాల్లో రక్తస్రావాన్ని నిలిపివేయడం, మెదడు ఒత్తిడిని తగ్గించడం లాంటి ఎమర్జెన్సీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి సిబ్బంది, చికిత్స పొందిన పేషెంట్లు, పాల్గొన్నారు.



# అనేక రంగాల్లో విద్యార్థులకు ఉత్తమ శిక్షణ

## ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రాధిక



### వరంగల్ తూర్పు కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)** కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు అన్ని రంగాలలో ఉత్తమ శిక్షణ ఇస్తూ వారిని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక తెలిపారు ఈ మేరకు గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాల వరంగల్ తూర్పు లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుక నిర్వహించుకున్నారు. ఈ వేడుకలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ రాధిక మాట్లాడుతూ విద్యార్థులకి జామ్ కల్పన, డిజిటల్ లిటరసీ, పీజీ కోర్సుల్లో శిక్షణ , సెల్ఫ్ హెల్ప్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ రంగాల్లో శిక్షణ కల్పిస్తున్నామనీ, భవిష్యత్తు కార్యాచరణలు తెలియజేస్తూ వారి సర్వతో ముఖాభివృద్ధికై కళాశాల అధ్యాపకులు మరియు తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. డిగ్రి పూర్తిచేసి పీజీ కొరకు సెంట్రల్ యూనివర్సిటీలో స్థానం సంపాదించిన విద్యార్థులను సత్కరించామన్నారు, కాబట్టి ఇలాంటి అవకాశాలను పునికి పుచ్చుకొని ఉన్నతమైన భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ విద్యార్థుల సత్ప్రవర్తన, సమయపాలన పాటించాలని, మిమ్మల్ని ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులంతా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని సూచించారు. తరువాత విద్యార్థినులు "సాంస్కృతిక కార్యక్రమంలో "భాగంగా, మిస్ ఫ్రెషర్స్ వరంగల్ ఈస్ట్ అందాల పోటీలు నిర్వహించుకున్నారు. ఈ వేడుకలో భాగంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ ,తృతీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ , స్నేహపూ రితమైన వాతావరణం కల్పిస్తూ, అన్ని రంగాల్లో మనమందరం ముందు ఉండాలని , తల్లిదండ్రులకు గురువులకు డిగ్రీ కళాశాలకు మంచి పేరు తీసుకు వస్తామని ఈ సందర్భంగా విద్యార్థులు తెలిపారు . ఈ విధంగా విద్యార్థులంతా స్వాగత సంబరాలను జరుపుకున్నారు. వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు



# ముత్తారం వద్ద చెట్ల పొదల తొలగింపు పై పోలీసుల సేవలు బేస్

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోనిముత్తారం గ్రామం నుంచి కొత్తకొండకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న చెట్ల పొదలురాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న చెట్ల పొదలను పోలీసులు తొలగించారు. ముత్తారం బస్టాప్ మూలమ లుపు వద్ద చెట్ల పొదలు రహదారి పక్కనే రోడ్డు ఇరువైపులా చెట్టుఅధికంగా పెరిగి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించాయిని ముఖ్యంగా కొత్తకొండ వీరభద్రస్వామి దర్శనానికి నిత్య భక్తులు,వాహనాల్లోవస్తుంటారు.వాహనదారులకు రహదారి స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాల పరిస్థితులు ఏర్పడ్డాయి.ఈ సమస్యను గుర్తించిన ముల్కనూర్ ఎస్ఐ ఆధ్వర్యంలో గురువారం జేసిబి సహాయంతో చెట్ల పొదలను తొలగించారు .దీంతో రహదారిపై రాకపోకలు సురక్షితంగా సాగేందుకు వీలు కలిగింది.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు స్వయంగా ముందుకు వచ్చిచేపట్టిన ఈ చర్యలను స్థానికులు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసులను అభినందించారు.

# నవరాత్రి ఉత్సవాలలో డీజేలకు అనుమతులు లేవు




### ఉత్సవాల నేపథ్యంలో జిల్లాలో పోలీసు బందోబస్తు

**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని, ఉత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పట్టణంతో పాటు అన్ని మండలాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈనెల 22వ తేదీ నుండి దుర్గాదేవి మరియు శారదా దేవి నవరాత్రి ఉత్సవాల ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉత్సవాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులచే గురువారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.సమావేశంలో ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని మరియు జైనథ్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మండప కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు నియమ నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో డీజే లకు అనుమతులు ఉండవని స్పష్టం చేశారు. మండపాల నిర్వహణలో నాణ్యమైన వస్తువులను కర్రలను, విద్యుత్ సామాగ్రిని, వినియోగించాలని సూచించారు. వర్షాలు ఉన్న సందర్భంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలను చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా కమిటీ సభ్యులు మండపాలలో రాత్రి సమయాలలో వ్యక్తులు నిద్రించేలా చూడాలన్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలలో పటిష్టమైన పోలీసు బందోబస్తు సెక్టార్లవారిగా, క్లస్టర్ల వారిగా విభజించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా అర్ధరాత్రి వరకు ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా సౌండ్ బాక్సుల ఏర్పాటు చేయకుండా ఉండాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలి. కార్యక్రమంలో డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు బొంపల్లి హనుమాన్లు, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, ప్రణయ్ కుమార్, ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పిసిసి అధ్యక్షుడికి ఘన సత్కారం



**తొర్రూరు, సెప్టెంబర్ 18 (జనం సాక్షి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించి ఏడాది రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి వారి స్వగృహానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలంలో పార్టీని బలోపేతం చేయడానికి చేసిన కృషి అభినందనీయమైంది. అన్ని వర్గాల నాయకులను సమన్వయం చేస్తూ పార్టీని గెలుపు దిశగా నడిపిస్తున్న తీరు ప్రతి కార్యకర్తకు నమ్మకం కలిగిస్తోంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించడంలో ఆయన నాయకత్వం కీలకమవుతుంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోరాడుతూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మహేష్ గౌడ్ తపన అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్షాలు దుష్ప్రచారం మానుకోవాలి



**ఆత్మకూర్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి):** ఆత్మకూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆత్మకూర్ పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయడం మానుకో వాలని గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని అప్పుల పాలు చేశారని వారిని ప్రజలు తరిమి కొట్టిన ఇంకా బుద్ధి రాలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే పై అసత్య ప్రకటనలు మానుకోవాలని రాష్ట్రంలో యూరియా కొరతను సృష్టించింది కేంద్ర ప్రభుత్వం బిజెపి అయితే కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేయడం సరికాదన్నారు. బిజెపి బిఆర్ఎస్ కలిసి డ్రామాలాడుతున్నారని ప్రజా ప్రభుత్వంలో వారికి ప్రజలు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తెలిపారు. యూరియా కొరత విషయంలో బిజెపి ఎంపీ బహిరంగంగా చెబుతుంటే కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బధనం చేయడం సరికాదన్నారు. బిజెపి బిఆర్ఎస్ నాయకుల డ్రమాలను తెలంగాణ ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని , మా ప్రజా ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడికక్కడ నిలదీస్తామని తెలిపారు. పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు నాయకులు పరకాల రేవూరి ప్రకాష్ రెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇది వారి విజ్ఞతకే వదిలిస్తున్నామని రాబోయే స్థానిక ఎలక్షన్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని అన్ని గ్రామ పంచాయతీలో సర్పంచి, ఎంపీటీసీ ,జెడ్పిటిసి ఎంపీపీలు ,జిల్లా పరిషత్ చైర్మన్ ల,ను కైవాసం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని ఆయన తెలిపారు.

## విద్యార్థినిలకు ఆర్థిక సహాయం-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నెరడిగొండసెప్టెంబర్18(జనంసాక్షి):**విద్యార్థులు చదవుతోపాటు క్రీడల్లో రాణించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం రోజున మండలంలోని బుగ్గారాం బి గ్రామంలోని గల గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినిలు హ్యాండ్ బాల్ పోటీల కొరకు గుడిహత్నూర్ మోడల్ స్కూల్ కి బయలుదేరే ముందు నెరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను కలసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి వసతి ఖర్చుల కొరకు రూ. 5వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లో రాణించాలని తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 64 జీవోను వెంటనే రద్దుచేయాలి

## పర్మినెంట్ టైమ్ స్కేల్ ను అమలు చేయాలి




మహదేవపూర్ :సెప్టెంబర్ 18 (జనంసాక్షి). 64 జీవోను వెంటనే రద్దు చేయాలని సమాన పనికి సమాన వేత్తనం చెల్లించాలని చాలీచాలని జీతంతో డైలీ వైస్ వర్కర్ గా వసతి గృహాలలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని ప్రభుత్వం పర్మినెంట్ టైమ్ స్కేలును అమలు చేయాలని గిరిజన ఆశ్రమ పాఠశాలతోపాటు వసతి గృహాల్లో పనిచేస్తున్న డైలీ వైజ్ వర్కర్లు మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల బాలుర వసతి గృహం ముందర నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 64 జీవోను ప్రవేశంపెట్టడం ద్వారా నష్టపోతున్నామని జీవోను వెంటనేరద్దుచేయాలని గత30 సంవత్సరాలుగా డైలీవైస్ వర్కర్లుగా చాలీచాలని జీవితముతో జీవనం సాగిస్తున్నామని. సమానపనికి సమానవేతనం ఇవ్వాలని ప్రభుత్వం పర్మినెంట్ టేమ్ స్కేల్ ను అమలుచేస్తు పెండింగ్ లో ఉన్న ఆరునెలల వేతనాలను వెంటనే చెల్లించలని వసతి గృహాల్లో పనిచేస్తున్న డేలివైజ్ వర్కర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఆదివాసి జెసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుడిమెత సమ్మయ్య. సమ్మెలో పాల్గొని వర్కర్లకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తులసిరామ్. ఖదీర్. శ్రీను. కిషన్. జావీద్. శ్యామ్. లక్ష్మి.సరోజన . వెంకటలక్ష్మి .డైలీ వైస్ వర్కర్లు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా సింగరేణి జీఎం ఎం శ్రీనివాస్ ఇంటర్ డిపార్ట్మెంటల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ (ఇండోర్ & అవుట్డోర్)లో శ్రీరాంపూర్ ఏరియా నుండి కంపెనీ స్థాయి పోటీలకు సెలక్ట్ అయిన ఉద్యోగులు, ఉద్యోగినిలకు క్రీడా దుస్తులను గురువారం పంపిణీ చేశారు.అనంతరం వార్షిక క్రీడలలో భాగంగా కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలకు సింగరేణి యాజమాన్యం అత్యంత ప్రాధాన్యతనిచ్చే సంస్థ అని,ఉద్యోగులు, క్రీడాకారులు అందరూ అందుబాటులో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు.కోల్ ఇండియా స్థాయిలో సింగరేణికి మంచి పేరు తీసుకురావాలని సీనియర్ క్రీడాకారులు యువ క్రీడాకారులను ప్రోత్స హించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె వెంకటేశ్వర రెడ్డి,డివై పీఎం దేవేందర్ రెడ్డి,సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి,స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ పాల్ సృజన్,స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్,ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎం కొమురయ్య,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసయ్య,జనరల్ కెప్టెన్ శ్రీనివాస్,ఇండోర్ కెప్టెన్ తోట సురేష్,కబడ్డీ కెప్టెన్ కార్తీక్ పాల్గొన్నారు.

# క్రీడల్లో జిల్లా స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

- అభినందించిన ప్రిన్సిపాల్ జ్యోతి




**చెన్నారావుపేట, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** క్రీడల్లో అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. చెన్నారావుపేట, నెక్కొండ ఎస్ జి ఎఫ్ ఐ జోనల్ స్థాయి క్రీడా పోటీలు మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో జరిగాయి. ఇందులో మోడల్ స్కూల్కు చెందిన విద్యార్థులు అండర్ 14 బాలుర విభాగంలో మొదటి స్థానంలో, అండర్ 17 బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు కబడ్డీలో వైశాలి, రాజేశ్వరి, ఆశ్రిత, ఖోఖో విభాగంలో స్వాతి, ఉష, వాలీబాల్ విభాగంలో మౌనిక, కబడ్డీలో జ్ఞానేశ్వర్ వాలీబాల్ లో గణేష్, జీవన్ ఖోఖో విభాగంలో చరణ్, గణేష్, జీవన్, అండర్ 14 విభాగంలో బ ఖోఖోలో సిద్ధూ, విష్ణువర్ధన్ బాలికల విభాగంలో రవిత్రయని, కబడ్డీలో మేఘన, అండర్ 14 బాయ్స్ కబడ్డీలో సిద్ధు, విష్ణులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను అభినందించారు.

# పారిశుద్ధ్య లోపంతో ఐదో వార్డు



**పరకాల, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** పరకాల మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డ్ ప్రజలు పారిశుద్ధ్య లోపంతో ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో మట్టి రోడ్డుపై నీరు నిలవడంతో నిత్యం దోమలతో పోరాడుతున్నారు. కనీసం గుంతలపై మొరం పోయేకపోవడంతో ప్రజలు నడవలేని పరిస్థితి ఏర్పడింది. వారానికి ఒకసారి చెత్త బండి వస్తుందని, పారిశుద్ధ్య పనులపై పట్టించుకునే వారు లేరని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ఐదో వార్డుకు జవాన్, పారిశుధ్య సిబ్బంది ఎవరో తెలియకుండా ఉందని, వార్డు సమస్యలపై తక్షణమే మున్సిపల్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## ఎంఆర్వో సారు

# కారుకు నంబరేది సారు




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 18, (జనంసాక్షి):** ఎంఆర్వో సారు కారుకు నంబరేది సారు. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సారుకు కారు నంబర్ కంటే హెూదానే ముఖ్యమా అని ప్రశ్నిస్తున్నారు ప్రజలు సదరు తహసీల్దార్ ను. బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల తహసీల్దార్ కారుకు నంబర్ ప్లేట్ ఉండాల్సిన ప్లేస్ లో నంబర్ ప్లేట్ పై హెూదా బోర్డు తగిలించడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే కనీసం కారు నంబర్ ఎంటో అని చూస్తే కనపడని పరిస్థితి. మరీ దగ్గరగా వెళ్లి చూస్తే తప్ప ఆసారు కారు నంబర్ కనబడదు. అదేదో సినిమాలో హాస్య సన్నివేశం లాగా మరీ భూతద్దం పెట్టి చూడాలేమో కారు నంబర్ కోసం అనేలా ఏదో నామ్ కే వాస్తే అంటూ, హెూదా బోర్డులో చిన్నగ కారు నంబర్ పెట్టడం కొస మెరుపు. అందరికి ఆదర్శంగా నిలవాల్సిన మండల స్థాయి ఉన్నతాధికారులే ఇలా కారుకు నంబర్ ప్లేట్ స్థానంలో హెూదా బోర్డు తగిలించుకొని తిరగడం ఏంటని ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైతే సారు హెూదాకు వచ్చిన ప్రమాదం ఏమి లేదుకాని కారుకు నంబర్ ప్లేట్ లేకుంటే ఏదైనా ప్రమాదం జరిగితే ఎలా ప్రశ్ని స్తున్నారు. ఇప్పటికైనా కారుకు నంబర్ ప్లేట్ పెట్టించాలని ప్రజలు కోరుతున్నారు.

# గట్లనర్సింగాపూర్‌లో పిఆర్ఏ కార్యక్రమం



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలంలోని గురువారం గట్లనర్సింగాపూర్ గ్రామంలో ఎస్.ఆర్.యూనివర్శిటీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (పిఆర్ఏ) కార్యక్రమం నిర్వహించారు.మూడు నెలలుగా గ్రామంలో నివసించి పరిస్థితులను అధ్యయనం చేసిన విద్యార్థులు గ్రామ వనరులు,సమస్యలు, వ్యవసాయం, పశుసంవర్ధక రంగంపై చార్టులు,గ్రాఫ్‌లు మ్యాపుల రూపంలో వివరాలు ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డా.జి. భూపాల్ రాజ్, ఆర్ఏడబుల్ ఇంచార్జి డా. జి.శ్రీకర్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్ఏ ద్వారా గ్రామ పరిస్థితులు స్పష్టమయ్యాయని భవిష్యత్ ప్రణాళికలకు ఇది మార్గదర్శకమని తెలిపారు. విద్యార్థుల కృషిని అధికారులు, గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆగ్రోనమీ పోఫెసర్ శ్రవ్య,కార్తీక్,హెచ్ పి.విద్యార్థులు బి.శివాని,చి. నవ్య, చైతన్య, సౌజన్య,నందిని,సుజంజలి,సంజనా,పూజ, తిరుపతి రావు,పాల్గొన్నారు.

# తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11 వార్డు పెద్దకుంటపల్లి తండాలో గురువారం జరిగిన తీజ్ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు. బంజార, లంబాడీ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన తీజ్ పండుగను గురువారం స్థానికులు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక మహిళలతో కలిసి డ్యాన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ లీడర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి,కాంగ్రెస్ నాయకులు



**పరకాల రూరల్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి చెందిన పలువురు బిజెపి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేస్తూ బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.వారికి గులాబీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.బిఆర్ఎస్ లో చేరిన వారిలో బిజెపి గ్రామ అధ్యక్షులు బండి ఉదయ్ కిరణ్,తాళ్ల ప్రదీప్,బూత్ కమిటీ అధ్యక్షులు గురజాల శివరాజు,బొజ్జమ్ శివ,కాంగ్రెస్ బూత్ కమిటీ అధ్యక్షులు చెన్న రాజేందర్ తదితరులు చేరారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. యూరియా దొరకక రైతులు చెప్పులను క్యూ లైన్‌లో పెట్టే దుస్థితి వచ్చిందని తెలిపారు. పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎక్కడని ఆయన ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ ఆగిపోయిందని,420 హామీలు, ఆరు గ్యారంటీలు అమలు కాలేదని ఎద్దేవా చేశారు.వచ్చే స్థానిక సంస్థల పోరులో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలని,మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,మాజీ వైస్ ఎంపిపి చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచులు సుమాల శ్రీనివాస్,బయ్యా రాజేందర్,గ్రామ బిఆర్ఎస్ నాయకులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# 7 లీటర్ల తల్లిపాలను దానం చేసిన పల్నాటి లిఖిత

- హనుమకొండలోని ప్రభుత్వ మాతృశిశు సంరక్షణ కేంద్రంకు అందజేత



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** మండలంలోని లింగా పురం గ్రామానికి చెందిన పల్నాటి కరుణాకర్ సతీమణి లిఖిత తన మూడు నెలల పాప వేదాన్యకు తల్లిపాలు తగినంతగా అందించిన అనంతరం మిగిలిన పాలను పాల స్టోరేజ్ బ్యాగుల్లో భద్రంగా నిల్వ చేసి హనుమ కొండలోని ప్రభుత్వ మాతృశిశు సంరక్షణ కేంద్రంకు 7 లీటర్ల తల్లిపాలను దానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచింది.ఇంతకుముందు ఆగస్టు 29న 4 లీటర్ల తల్లిపాలు ఇదే ఆసుపత్రికి దానం చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్ర మంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, లిఖిత తల్లిదండ్రులు పాల్గొన్నారు. తల్లిపాలు దానం చేయడం ద్వారా పలు కారణాల వల్ల తల్లిపాలు అందని శిశువులకు అవసరమైన పోషణను అందించగలు గుతారని తెలిపింది. ఈ మానవీయ చర్య ఇతర తల్లులకు స్ఫూర్తినిచ్చే విధంగా నిలుస్తుందని తల్లిపాల దానం ద్వారా శిశువుల ఆరోగ్యాన్ని కాపా డేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం ప్రతి తల్లికి శిశువు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రేరణగా నిలుస్తుందని ఆమె పేర్కొంది.

# ఉత్తమ ప్రైవేట్ ఉపాధ్యాయురాలికి సన్మానం



**సారంగాపూర్, సెప్టెంబర్17 (జనంసాక్షి):** సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా నిర్మల్‌లో జరిగిన గురుపూజోత్సవ వేడుక కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేశారు. సారంగపూర్ మండల ప్రైవేట్ స్కూల్ నేతాజీ పబ్లిక్ స్కూల్(కౌట్లబి) ఉపాధ్యాయురాలు మంచాల కృపారాణి ఈ అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయులకు కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.

# కలెక్టర్ పై కక్షపూరిత ఆరోపణలు సరికాదు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య



**మంగపేట సెప్టెంబర్ 18(జనంసాక్షి) :** దుహంకార భావంతో స్థాయిని మించి ఒక జిల్లా మెజిస్ట్రేట్ హొదా కలిగిన జిల్లా కలెక్టర్ పైనే ఇష్టానుసారంగా కక్షపూరితంగా ఆరోపణలు చేసిన గుడువర్తి నరసింహమూర్తి పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్య నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం అయ్యోరీ యానయ్య మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో మిర్చి, మొక్కజొన్న నకిలీ విత్తనాలను రైతులకు అందించి రైతులు తీవ్రంగా నష్టపోయే విధంగా చేసినటువంటి నరసింహమూర్తి పై చర్యలో భాగంగా జిల్లా కలెక్టర్ రైతులకు నష్టపరిహారాన్ని భర్తీ చేశారు. ఈ విషయంపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ పైనే హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో ఇష్టానుసారంగా మాట్లాడారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే జిల్లా కలెక్టర్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా నేరుగా కేటీఆర్ ను కోరారు. అంటే నరసింహమూర్తి లాంటి కల్తీ విత్తనాల వ్యాపారులకు సహకరించింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రజలు ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలి. అందుకోసమే తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చర్యలు తీసుకుంటామన్నడం దుహంకార భావమని వారన్నారు. నకిలీ విత్తనాల వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటూ అలాంటి వ్యాపారుల నుండి రైతులకు నష్టపరిహారం ఇప్పించడంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా నిలిచిందని వారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, యర్రంగారి సురేష్, హుస్సేన్, హిదయతుల్లా, మాసిరెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

- ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా వెంటనే అందించాలి
- మెపా తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 18(జనంసాక్షి):** విద్యుత్ షాక్ తో మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మెపా తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన చిరబోయిన రాజు అనే భవన నిర్మాణ కార్మికుడు తన వృత్తిలో భాగంగా ఖాదర్ పేట గ్రామానికి వెళ్లి పెండ్లి ఐలయ్య ఇంటి స్లాబ్ నిర్మాణ పనుల్లో భాగంగా సెంట్రింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతని మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే తక్షణ సహాయం కింద రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలన్నారు. ఇంటి యజమాని పెండ్లి ఐలయ్య భవన నిర్మాణ కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోలిదాసరి రాము, గౌరబోయిన ముకేశ్, తెప్ప రమేష్, పాల్గొన్నారు.

# కలెక్టర్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 18(జనంసాక్షి):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో విశ్రాంతి భవన ఆవరణలోమీడియా ముఖంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. మీడియా ముఖంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ కలెక్టర్ పై బిఆర్ ఎస్ నాయకుడు అయినా గొడవర్తి నరసింహ మూర్తి అనుచిత వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండించారు. 900 మంది రైతులను మోసం చేసి, కంపేని నుండి వచ్చే కోట్ల రూపాయలు స్వాహ చేసిన మోసాన్ని రైతులు ఇంకా మర్చి పోలేదని అన్నారు. నకిలీ విత్తనాల వల్ల ముగ్గురు ఆదివాసీ రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఆదివాసీ రైతులకు పంట నష్ట పరిహారం అందేలా న్యాయం చేసిన కలెక్టర్ ని విమర్శలు చేసే స్థాయి గొడవర్తి నరసింహ మూర్తి లేదని అన్నారు. బిఆర్ ఎస్ పార్టీ అధికారం లోకి వస్తే కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని నరసింహ మూర్తి చేసిన వ్యాఖ్యలను ఉప సంహరించుకొని, బహిరంగా క్షమాపణ చెప్పాలని అన్నారు. లేదంటే పార్టీ శ్రేణులు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ చిడం మోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, వాజేడు నాయకులు విక్రాంత్, సీతా దేవి, పుష్ప లత, మద్దూకూరి ప్రసాద్, జిల్లా నాయకులు మన్యం సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# పురుషోత్తం రెడ్డి వార్షిక వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి, దివంగత నలమాదా పురుషోత్తం రెడ్డి సంవత్సరిక వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ- రాజేందర్ రెడ్డి పాల్గొని, పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాన్ల ఝాన్సీ- రాజేందర్ రెడ్డి లు మాట్లాడుతూ పురుషోత్తం రెడ్డి ప్రజా సేవలో చూపిన నిబద్ధత, కష్టనష్టాలను లెక్క చేయని త్యాగ స్వభావం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేయడం ద్వారా సమాజానికి నిజమైన గౌరవం చెల్లించినట్లవు తుందని పేర్కొన్నారు. ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచే నాయకుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొని, పురుషోత్తం రెడ్డి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

# ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా చర్యలు చేపట్టాలి

- 31వ డివిజన్ శాయంపేటలో క్షేత్ర స్థాయి లో శానిటేషన్ నీటి సరఫరా పరిశీలనలు



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 18(జనంసాక్షి):** ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.బల్దియా పరిధిలోని 31 డివిజన్ శాయంపేటలో గురువారం కమిషనర్ క్షేత్ర స్థాయిలో శానిటేషన్ నీటి సరఫరా పరిశీలనలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ లలో చెత్త వాహనాలు వారికి కేటాయించిన ప్రాంతంలో గృహాల నుండి చెత్తను సేకరించాలని ఖాళీ ప్రాంతాలలో చేత్త వేయకుండా నివారించాలని సమయపాలన పాటిస్తూ చెత్త సేకరణ జరపాలని చెత్త సేకరణ క్రమంలో సంబంధిత యాజమాన్యాల సంతకాలు తీసుకోవాలని ఆదేశించిన కమిషనర్ శానిటేషన్ సిబ్బంది రోజు చెత్త సేకరణ చేస్తున్నారా? అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ రవి కుమార్, ఏ ఈ సౌజన్య, సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాంగోపాల్ పురంలో బొడ్డెమ్మ వేడుకలు



**వరంగల్ తూర్పు, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** వరంగల్ నగరంలోని రంగసాయిపేట శివారు రాంగోపాలపురంలో గురువారం బొడ్డెమ్మ వేడుకలను ఏడవ రోజు అత్యంత వైభవంగా మహిళలు నిర్వహించారు.ఈ సందర్భంగా సాంప్రదాయ బద్ధమైనటువంటి బొడ్డెమ్మ పాటలు పాడుతూ భజనలు చేస్తూ అలరించారు. గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ బొడ్డెమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పతంజలి యోగ్ పీట్, ఆర్ఎస్ఎస్ బాధ్యులు నీలం నిర్మల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు తుంగభాగ్య నీలం రాజమణి ఉమామహేశ్వరి పద్మమ్మ బుచ్చమ్మ జీవనజ్యోతి సుగుణ అర్చన జ్యోతి ఝాన్సీ రవళి వేద కుమారి మల్లమ్మ కనక లక్ష్మి హంస అరుణ సులోచన లక్ష్మి వసంత, సుజాత అంజలి రజిత, ఎల్లమ్మ వెంకటలక్ష్మి ఉమా లక్ష్మి జి రమాదేవి సులోచన తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 18(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైనటువంటి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లకు శిక్షణ కార్యక్రమం లో భాగంగా ములుగు జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి ఇద్దరు అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిక్షణ కొరకు రావడం జరిగింది ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేపట్టడం జరిగింది ఇందులో భాగంగా పలు వాహనాలకు రోడ్ టాక్స్ సరియైన పేపర్లు లేనందున కేసులు రాయడం జరిగింది ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రవాణాశాఖ అధికారి బారాగాడి శ్రీనివాస్ మరియు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఫర్హాన్ అనీఫ్ మరియు సవారి గౌతమ్ కానిస్టేబుల్ ప్రభాకర్ పాల్గొన్నారు



# సీఎం సహాయ నిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌లి



**బోథ్, సెప్టెంబర్ 18(జనంసాక్షి):** పేదలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు..గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ నియోజకవర్గానికి చెందిన 105 మందికి 24 లక్షల 36 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు..ఈ సంద ర్భంగా మాట్లాడుతూ వేలాది మంది,పేద మధ్యతరగతి ప్రజలకు సిఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతను అంది స్తున్నట్టు చెప్పారు.. ఏ సందేశాలు ఉన్న తమకు సంప్రదించాలన్నారు..అనంతరం బోథ్ సిహెచ్సి సందర్శించి ఆసుపత్రిలో రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను అలాగే ఆసుపత్రిలో అవసరమయ్యే వివిధ పరికరాలను అందుబా టులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన ట్లు తెలిపారు ..కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచ్ సురేందర్,నారాయణ,శ్రీధర్ రెడ్డి,స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గార్లపల్లి జగదీశ్వర్ జ్ఞాపకార్థం సాయి భోజన్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 18, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గార్లపల్లి జగదీశ్వర్ జ్ఞాపకార్థం ఆయన కూతురు అల్లుడు జీగురు మాలతి నాగయ్య సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలిం తలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్ర మాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి పిలుపుని చ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్ర మములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతరాజుల తిరుపతి, జి లావణ్య, జి రమాదేవి, ఎం కవిత, ఎన్ స్వరూప, పి ప్రశాంత్, యం రాఘవ, భీమన్న, దాతలు జీగు రు మాలతి నాగయ్య పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

## సింగరేణి కార్మికులకు నలబై శాతం వాటా చెల్లించాలి

**నస్పూర్ (జనంసాక్షి):** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరముగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తిని సాధించిన సింగరేణి కార్మికులకు వాస్తవ లాభాలను ప్రకటించి నలభై శాతం లాభాల వాటా వెంటనే పంపిణీ చేయుటకు ఆదేశాలు జారీ చేయాలని,లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి,నాయకులు రాగం రాజేందర్,మంద కమలాకర్,మేకల స్వామి,జెల్ల తిరుపతి,మోతే ఓదెలు,కుంట రాజు,కిరణ్ కుమార్,కుమ్మరి చంద్రశేఖర్,చల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి

- వందే భారత్ రైల్ ను ప్రారంభించిన ఎంపీ ,ఎమ్మెల్యేలు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి జరుగుతుందని అదిలాబాద్ ఎంపీ నగేష్, సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబులు తెలిపారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం రు.80 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వారు తెలిపారు. గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ లో వందే భారత్ ట్రైన్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రు.60 కోట్లతో సిర్పూర్ కాగజ్నగర్ రైల్వే స్టేషన్ ఉన్నదీకరణ కోసం పనులు దసరా పండగ తర్వాత ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.3వ నెంబర్ ప్లాట్ ఫామ్ పై టికెట్ బుకింగ్ స్టేషన్, షెడ్ల నిర్మాణం, ఫ్లై ఓవర్ బ్రిడ్జి, తదితర నిర్మాణాల కోసం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ వాత్సవ తమ విన్నపం మేరకు వెంటనే నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. ప్రస్తుతం సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలో 400 రైళ్లు నడుస్తున్నట్లు పేర్కొన్నారు. వందే భారత్ రైల్ ఉదయం 8 గంటల 10 నిమిషాలకు సికింద్రాబాద్ కు కేవలం మూడు గంటల్లోనే చేరుకుంటుందని తెలిపారు. అలాగే సిర్పూర్ కాగజ్నగర్ రైల్వే స్టేషన్ నుంచి కొత్తగా రెండు రైళ్లు త్వరలో ప్రారంభించిపోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఒకటి కొమరం భీమ్ ఎక్స్ప్రెస్, రెండోది ఠాగూర్ నగర్ ఎక్స్ప్రెస్ రైలు నడుస్తాయని తెలిపారు. కొమరం భీమ్ ఎక్స్ప్రెస్ తో ఉదయం వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చేందుకు వీలుంటుందని అన్నారు.అలాగే ఠాగూర్ నగర్ ఎక్స్ప్రెస్ తో కలకత్తా కు వెళ్లేందుకు బెంగాలీ ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఎమ్మెల్యే హరీష్ బాబు వివరించారు.కాగజ్ నగర్ మండలంలోని చింతగూడ రైల్వే గేటు వద్ద రు. 65 కోట్ల తో ఫ్లైఓవర్ బ్రిడ్జి మంజూరు అయినట్లు వివరించారు. అలాగే కేరళ ఎక్స్ప్రెస్ ను సైతం కాగజ్నగర్లో ఆపే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో కేరళ అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, రైల్వే డిజిఎం ఉదయ నాథ్, మేనేజర్ కైలాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, పాల్గొన్నారు.

### అందరి భాగస్వామ్యంతో హెచ్ఐవి,

# ఎయిడ్స్ వ్యాధిని నివారించాలి : డాక్టర్ రాజా రమేష్



**నిర్మల్ రూరల్, సెప్టెంబర్18 (జనంసాక్షి):** అందరి భాగస్వామ్యంతో హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధిని నివారించాలని జిల్లా హెచ్ఐవి,ఎయిడ్స్ నియంత్రణ కార్య నిర్వహణ అధికారి డాక్టర్ రాజా రమేష్ తెలిపారు. తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆదేశానుసారం గురువారం జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు హెచ్ఐవి,ఎయిడ్స్ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలోఆయన మాట్లాడారు సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని హెచ్ఐవి,ఎయిడ్స్ నివారణకు కృషి చేయాలని తెలిపారు.అందరూ ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే, నవ సమాజ నిర్మాణం అవుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని ఆయన సూచించారు.జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ హెచ్ఐవి సోకే మార్గాలను విద్యార్థులకు వివరించారు.అలాగే హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధిపై ఉన్నటువంటి అపోహలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ శకుంతల మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలిపారు.ముఖ్యంగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నివారణకు విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధి నివారణపై ఆ దృశ్య రూపకంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం హెచ్ఐవి,ఎయిడ్స్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ఉప ప్రిన్సిపల్ మంజుల,కళాశాల ఉపాధ్యాయులు నాగజ్యోతి, డాప్యూ సూపర్వైజర్ ఐసిటిసి కౌన్సిలర్లు విలాస్, ఎల్లేష్,షూర్ ఎన్జీవో పీ ఎం మల్లికార్జున్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడికి ఘనంగా పదవి విరమణ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం



**మరిపెడ సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** మరిపెడ మండల కేంద్రంలోనీ మరిపెడ సీతారాంపురం స్కూల్లో మండాది రామ చంద్రు ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 36 సంవత్సరాలు సుదీర్ఘంగా పదవీ బాధ్యతలు స్వీకరించి గురువారం వారు పదవి విరమణ సందర్భంగా ఆత్మీయంగా వారికి వీడ్కోలు పలి కారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టినాట్టి నుండి పదవి విరమణ పొందిన వరకు ఎలాం టి సెలవులు పెట్టకుండా విద్యార్థులకు విద్యనందించారని తోటి సహచర ఉపాధ్యా యులు కొనియాడారు.భవిష్యత్తులో కూడా సమాజ బాగు కోసం పనిచేసే అదృష్టాన్ని ఆ దేవుడు కల్పించాలని కోరారు.ఉపాధ్యాయ బృందం సీతారాంపురం స్కూల్ ప్రధా నోపాధ్యాయులు,సభాధ్యక్షులు అబ్బూరి సునీల్ కుమార్,స్టాఫ్ సెక్రెటరీ జగ. వెంకటేశ్వర రావు,పిఆర్టీయు మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి, ప్రధా న కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్ నాయక్, గుగులోతు మంగు నాయక్ ఎస్ ఏ ఇంగ్లీష్,,సీఆర్పీ జానకీరామ్, ఉపాధ్యా యులు మురళి కృష్ణ మంగీలాల్,కేదారి,రవి,హరి, వెంక టేశ్వర రావు,సందీప్ ఘనంగా సన్మానించారు.

## కళాకారులకు డప్పులు పంపిణీ

**పాలకుర్తి, సెప్టెంబరు 18(జనంసాక్షి):** మండలంలోని తొర్రూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ కూస భాస్కర్ ఈరవెన్ను గ్రామానికి చెందిన డప్పు కళాకారులకు గురువారం డప్పులను అందచేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తన తండ్రి కూస కొంరయ్య స్మారకార్థం గ్రామానికి చెందిన కళాకారులకు రూ.50 వేలు విలువ గల 60 డప్పులను అంద చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్, మాజీ మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు, సత్తిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అశోక్ రెడ్డి. మహేందర్ రెడ్డి, బీజేపీ గ్రామ అధ్యక్షుడు ముస్కు ఉప్పలయ్య, మాజీ ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, ఉపేందర్. ఉన్నారు.



# సేవా పక్షం-2025లో భాగంగా లాదెళ్లలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**ఆత్మకూరు/దామెర, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న "సేవా పక్షం-2025" లో భాగంగా లాదెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పరిసర ప్రాంతంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఆలయం చుట్టుపక్కల పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ పుట్టినరోజును సేవా కార్యక్రమాలతో ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులకు దోహదం చేస్తుండటం గర్వకారణం. స్వచ్ఛ పరిసరాలు దేవాలయ పవిత్రతను కాపాడటమే కాకుండా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దారితీస్తాయి.వికసిత్ భారత్ లక్ష్య సాధనకు స్వచ్ఛ భారత్ ఉద్యమం కీలకం.యువతలో సేవాభావం పెంపొందించడానికి సేవా పక్షం ఎంతో ఉపయోగకరం."సేవే నిజమైన పూజ", అందరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, మండల కార్యదర్శి మాందాటి ఈశ్వరమ్మ, ఓబిసి



మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సుమంత్, బూత్ అధ్యక్షులు అన్నబోయిన రోహిత్, జక్కుల శ్రీకాంత్, సీనియర్ నాయకులు డెంగు నవీన్, వేల్పుల సుధాకర్, కులను పాక సుధాకర్, మాదాసి చిరంజీవి, రామంచి చిరంజీవి, పిడుగు అనిల్, నరేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### జైపూర్ మునిసిపల్ కార్పొరేషన్‌ను

# సందర్శించిన మేయర్ కార్పొరేటర్లు అధికారుల బృందం

- జైపూర్ అభివృద్ధి కార్యక్రమాలను దృశ్య మాధ్యమం ద్వారా వివరణ
- గ్రేటర్‌లో చేపట్టిన శానిటేషన్ విధానాలను వివరించిన నగర మేయర్
- నగర మేయర్ కార్పొరేటర్‌లు అధికారులకు సత్కారం

**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 18(జనంసాక్షి):** స్టడీ టూర్ లో భాగం గా గ్రేటర్ మేయర్ కార్పొరేటర్ అధికారుల బృందం బుధవారం రాజస్థాన్ లోని జైపూర్ నగరానికి చేరుకుంది.ఈ సందర్భంగా జైపూర్ మున్సిపల్ కార్పొరేషన్ ను క్షేత్ర స్థాయిలో సందర్శించిన నేపధ్యం లో జైపూర్ మేయర్ డా.సౌమ్య గుజార్ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి కార్పొరేటర్ లు అధికారులకు జైపూర్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వచ్ఛతా పై వారు అమలు చేస్తున్న విధానాలను వివరించారు.జైపూర్ మునిసిపల్ కార్పొరేషన్ స్వచ్ఛతా లో 16 వ ర్యాంక్ సాధించడం తో పాటు స్వచ్ఛతాహి సేవ లో మొదటి ర్యాంకు సాధించడం వారు నిర్వహిస్తున్న ఎఫ్ ఎస్‌టిపితో పాటు సుమారు వెయ్యి టన్నుల సామర్థ్యం తో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్వహిస్తు దాని నుండి 12 మెగా వాట్ ల విద్యుత్ ను ఉత్పత్తి చేయడం,ఆర్ ఎఫ్ డి కి సంబంధించిన ప్లాంట్, సివరేజి ట్రీట్మెంట్ ప్లాంట్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్లాంట్ లు నిర్వహించడం 100% గృహాల నుండి తడి పొడి చెత్త ను వేరు గా సేకరణ జరపడం ట్రాన్స్ ఫర్ స్టేషన్ లను నిర్వహించడం జరుగుతుందని ఇది పింక్ సిటీ మాత్రమే కాకుండా ప్లాంట్ సిటీ గా రూపుదిద్దుకుంటుందని ప్రజల భాగస్వామ్యం తో పాటు ప్రజా ప్రతినిధుల సహకారం అడ్మినిస్ట్రేషన్ బాగుందని,నగరం లో గోడల మీద నగరం యొక్క ప్రాశస్త్యాన్ని తెలియజేసేలా పెయింటింగ్స్ వేయడం జరిగిందని, వాటి ద్వారా నగరం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చునని ,భవిష్యత్తులో మెరుగైన ర్యాంక్ సాధించేలా కృషి చేస్తామని ప్రధానికి వాగ్దానం చేయడం జరిగిందని ఆ దిశ గా తమ ప్రయత్నాలు కొనసాగుతాయని,ప్రతి స్వచ్ఛ ఆటో కు జైపూర్ అభివృద్ధికి సంబంధించిన పాటను (ఆడియో) ను ప్రదర్శిస్తూ వారి లో ప్రేరణ ను కలిగిస్తూ చెత్త సేకరణ ను కొనసాగుతూ తడి పొడి చెత్త ను వేరుగా అందించేలా ప్రోత్సహిస్తు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకు ండా చర్యలు తీసుకుంటున్నామని తెలుపగా ఈ సందర్భంగా మన నగరానికి చెందిన కా ర్పొరేటర్లు అధికారులు లేవనెత్తిన పలు అను మా నాలకు (సమస్యలకు) అక్కడి అధికారులు సమాధానాలిచ్చారు.ఈ సందర్భంగా వరంగల్ గ్రేటర్ నగర మేయర్ మాట్లాడుతూ జైపూర్ నగర మునిసి పాలిటీకి వరంగల్ మున్సిపాలిటీ కి సారూప్యత ఉందని రెండు నగరాలు హెరిటేజ్ నగరాలుగా, యునెస్కో నుండి గుర్తింపు పొందాయని వరంగల్ నగరం స్వచ్ఛత లో దూసుకుపోతోందని ఇటీవల ప్రకటించిన స్వచ్ఛతా ర్యాంక్ లో 22 వ ర్యాంక్ దక్కించుకుందని ప్రజల్లో స్వచ్ఛతా పట్ల చైతన్యం తీసుకురావడానికి అనేక రకాల అవగాహన కార్యక్రమాలు చేపడు తున్నామని నగరం లో త్వరలో వెస్ట్ ఎనర్జీ ప్లాంట్, బయో కంపోస్ట్ ప్లాంట్, సి బి జీ ప్లాంట్ ,బయో మిథనైజేషన్ ప్లాంట్ లు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగరం పై ప్రత్యేక దృష్టి సారించి నగరం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు రూ.4100 కోట్లు కేటాయించారని అట్టి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.జైపూర్ నగరానికి వరంగల్ నగరానికి సారూప్యత ఉందని జైపూర్ కు చెందిన మేయర్ కార్పొరేటర్లు అధికారులు వరంగల్ నగరాన్ని సందర్శించాలని జైపూర్ మేయర్ డా.సౌమ్య గుజార్ ను కోరగా అందుకు వారు సమ్మతిని తెలిపినట్లు మేయర్ తెలిపారు.



అనంతరం జైపూర్ మేయర్ అధికారులు నగర మేయర్ తో పాటు కార్పొరేటర్ లు అధికారులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను ప్రధానం చేశారు.

# విద్యుత్ ఘాతంతో కుర్ర మృతి

**రాయపర్తి,సెప్టెంబర్ 18(జనంసాక్షి):** మేతకు వెళ్లిన కుర్ర విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన మండలంలోని పానీష్ తండా శివారు కొత్త తండాలో గురువారం జరిగింది.తండావాసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.కొత్తతండాకు చెందిన భానోతు కమలమ్మ తనకున్న ఎకరం భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంది.కొంతకాలం కిందట ఓ గేదెను కొనుగోలు చేసింది.ఓ కుర్ర జన్మించగా నిత్యం వాటిని మేపుతూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంది.తన వ్యవసాయ భూమలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉంది.ఈ క్రమంలో బుధవారం రాత్రి తాడు తెంచుకుని వెళ్లిన కుర్ర మేత మేస్తున్న క్రమంలో కిందికి ఉన్న విద్యు తీగలకు తగిలి కరెంట్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది.గురువారం ఉదయం మృతి చెందిన కుర్రను చూసి విలవిలలాడింది.దానిపై పడి రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది.విద్యుత్ తీగలు కిందికి ఉండడం వల్లే ప్రమాదం చోటు చేసుకుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని ఎత్తు ప్రాంతంలో



ఏర్పాటు చేయాలని తండావాసులు కోరారు.రూ. 20 వేల విలువైన కుర్ర మృతితో బాధితురాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనతో తండావాసులు చలించారు.

# సింగరేణిలో అగ్నిప్రమాదం



**భూపాలపల్లి, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా గనిలో వెల్డింగ్ చేస్తున్న సమయంలో అగ్ని ప్రమాదం లోఇద్దరు కార్మికులకు అస్వస్థత భూపాలపల్లి ఏరియా సింగరేణి కేటీకే 5 ఇంక్లైన్ రెండవ లెవెల్ వద్ద వెల్డింగ్ చేస్తున్న క్రమంలో నిప్పు అంటుకుని వెలువడిన విషవాయువులు. అన్వేష్, ప్రదీప్ అనే ఇద్దరు సింగరేణి కార్మికులు ఏరియా ఆసుపత్రికి చేరారు. ఈ ప్రమాదం మొదటి షిఫ్ట్ ఎండింగ్ టైం లో జరిగినట్టుగా తెలుస్తుంది. ఈ విషయాన్ని అధికారులు దాచిపెట్టి రెండవ షిఫ్ట్ కార్మికులను విధులు నిర్వహించుటకు డిస్ట్రిబ్యూషన్ చేసినట్టుగా కార్మికులు చెప్తున్నారు ఈ విషయం తెలిసిన కార్మికులు వెంటనే గనిలోపల నుండి వెనకకు వచ్చిన కార్మికులు. హుటాహుటిన సింగరేణి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. సింగరేణిలో నిత్యం ఏదో ఒకచోట  జరుగుతున్నట్టుగా కార్మికులు అంటున్నారు .

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**చిట్యాల సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల కృష్ణగౌడ్ (36) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. గ్రామానికి చెం దిన కృష్ణ గౌడ్  మంగళవారం ఇంటికి వెళుతున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి  కిందపడ్డాడు. దీంతో తీవ్ర గాయాలు అయ్యాయని కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స నిమిత్తం హనుమకొండ లోని  ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా , చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పారు. మృతుడికి భార్య, కుమారుడు కు మార్తె ఉన్నారు.  కృష్ణ గౌడ్ మృతితో  గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.


## ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్



**మంగపేట సెప్టెంబర్ 18(జనంసాక్షి):** మంగపేట ఎంపీడీవో (ఎఫ్ఎసీ) గా గురువారం అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎంపీవో పొదిళ్ల శ్రీనివాస్. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేస్తున్న భద్రు నాయక్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు డీఆర్డీఏగా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్నటువంటి పొదిళ్ల  శ్రీనివాస్ బాధితులు స్వీకరించారు. అనంతరం కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేయనున్నట్లు వారు తెలిపారు.

## సంవత్సర  విమోకము కార్యక్రమానికి హాజరైన బోరంచు

**ఆదిలాబాద్ ప్రతినిధి. (జనంసాక్షి):** హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి నివాసంలో నిర్వహించిన మంత్రి తండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి సంవత్సర విమోకము కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నుండి  కార్యక్రమానికి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై మంత్రిని కలిసి అనంతరం  పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు



## ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించాలి

- బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 18(జనంసాక్షి):** ప్రజా పాలన పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యం వహిస్తోందని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంతో పేదలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యవసర శస్త్రచికిత్సలు వాయిదా పడుతున్నాయి, "ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులు డబ్బుల కోసం తల్లడిల్లుతున్నారు. ఇది ప్రజా పాలన? లేక ప్రజల ప్రాణాలతో ఆటలాడటమా?" అని జంపన్న మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ పథకం తెలంగాణ పేదలకు ఆపన్నహస్తమని, దాన్ని నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. సాంకేతిక కారణాలు, బకాయిల పేరుతో నిరపరాధుల ప్రాణాలు బలిగా కూడదని జంపన్న హెచ్చరించారు. "ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి అన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను పునరు ద్ధరించాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు" అని జంపన్న హెచ్చరించారు.

## కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరిక

- కండువాలు కప్పి ఆహ్వానించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల..



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** మండలంలోని అమృతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బానోత్ బాలాజీ, జర్పుల బాలులు బిజెపి మండల ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి, మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్ ల ఆధ్వర్యంలో బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో గురువారం బిజెపి పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి ఆయన బిజెపి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమలో మండల ప్రధాన కార్యదర్శి కీసరి సాంబరాజు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మరాఠీ ఉప్పలయ్య, మేర్గు యాకయ్య, మేర్గు నవీన్, తోటగిరి నారాయణ, బానోత్ నరేష్, పడిదం హరి కృష్ణ, లావుడ్య సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లంబాడీల ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలి

- వరంగల్ జిల్లా సేవాలాల్ సేన జిల్లా నాయకులు మూడు రమేష్ నాయక్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 18(జనంసాక్షి):** నేడు శుక్రవారం జరిగే హైదరా బాద్ లంబాడీల ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా సేవాలాల్ సేన జిల్లా నాయకులు మూడు రమేష్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో లంబాడీల ఆత్మగౌరవ మ హాసభను హైదరాబాద్ నడిబొడ్డున ఇందిరా పా ర్క్ వద్ద నేడు శుక్రవారం నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో నుండి లంబాడీ బిడ్డలు వేలా దిగా తరలి వచ్చి జాతి ఐక్యతను చాటాలని ఆయన కోరారు. అలాగే ఆత్మగౌరవ మహాస భను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ ఆత్మకూర్ మండల అధ్యక్షులుగా కలకోట్ల రాజేష్

**ఆత్మకూర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** జాతీయ మానవ హక్కుల కమిటీ ఆత్మకూర్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలను ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల అధ్యక్షుడు కలకోట్ల రాజేష్ , ప్రధానకార్యదర్శి వేల్పుల గణేష్ మాట్లాడుతూ మా నియమకానికి సహకరించినటువంటి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య హన్మకొండ జిల్లా అధ్యక్షులు బండి సదానందం , జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన మహేష్ కి ధన్యవాదాలు తెలిపారు.

# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

- గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ




**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** పౌష్టికాహారం తోనే గర్భిణీలు, బాలింతలు, చిన్నారు లు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏదునూరి సత్యనారాయణ అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో గురువారం అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యం లో పోషణ మాస మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా కిశోర బాలికలకు బిఎంఐ పరీక్షలు నిర్వహించి, పిల్లల కోసం బరువు ఎత్తు కొలతలు తీయడం జరిగింది. ఆహారం లో చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించే విషయంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడు తూ సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్య సమ సమాజం రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఈనెల 17 నుండి నుండి వచ్చే నెల 16వ తేదీ వరకు జరగను న్న పోషణ మహోత్సవాల్లో అంగన్వాడీ టీచర్లు ప్రతి ఇంటిని సందర్శించి పోషణ లోపం ఉన్న గర్భిణీలను, తల్లులను, చిన్నారులను గుర్తించి ఆరోగ్య వంతులుగా చేయడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పిల్లలకు సక్రమంగా పోషకాహా రం అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి టీచర్లపై ఉందని అన్నారు. పోషణ మాస ఉత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, అంగన్వాడిటీచర్లు పద్మ, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

– బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ భారత్



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ అన్నా రు.చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ చిల్పూర్ మండల కమిటీ ఆధ్వర్యం లో పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భం గా మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యత లు స్వీకరించిన తరువాత స్వచ్ భారత్ మిషన్ ప్రారం భించి, ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి కొంత సమ యం కేటాయించాలని, సేవా పక్షంలో భాగంగా బీజేపీ నాయకులు తమ గ్రామాల్లో ఇలాంటి శుభ్రతా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కాపాడే విధంగా ప్రతిరోజూ పట్టణాలు, గ్రామాల్లో దోమల మందు పిచికారీ చేయా లని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చూపిస్తే బీజేపీ పోరాటానికి సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్రఅధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్,రాష్ట్ర నాయకులు గొంగళ్ల మహేష్,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు బాల్నే శ్రీనివాస్ గౌడ్, జిల్లానాయకులు తాళ్ల పల్లి వెంకటేశ్వర్లు గౌడ్,మీడియా కన్వీనర్ కాదుగాయ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్రీనివాస్, ముక్కెర రమేష్ యాదవ్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఊరటి రాజు ముదిరాజ్, మండల నాయ కులు అనిల్ నాయక్, కట్ల అనిల్ కుమార్ ముదిరాజ్ లింగమూర్తి పాల్గొన్నారు.

## యోగ సాధన విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతుంది

**చిట్యాల సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** యోగ ధ్యాన సాధన విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతుందని హార్ట్ ఫుల్ నెస్ యోగా సంస్థ మోడల్ కోఆర్డినేటర్ బొనగాని లక్ష్మణ్ ,యోగ శిక్షకుడు విష్ణు అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని జూకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డిఈఓ రాజేందర్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ ఆధ్వర్యంలో మూడు రోజుల ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఆర్ట్ ఫుల్ నెస్ యోగా సంస్థ నోడల్ కోఆర్డినేటర్ బోనగాని లక్ష్మణ్, యోగ శిక్షకుడు విష్ణు విద్యార్థులకు అనేక యోగ ఆసనాలను ప్రదర్శించి వాటి శారీరక మానసిక ప్రయోజనాలను వివరాణాత్మకంగా తెలిపారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగ శరీరానికి ఆరోగ్యం, మనసుకు శాంతి, ఆత్మకు బలం, జీవితానికి స్ఫూర్తి ప్రసాదిస్తుందని తెలిపారు. యోగ ధ్యాన సాధన విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతుంది. అంతేకాకుండా జ్ఞాపక శక్తిని మెరుగుపరుస్తుంది. భయాలు, ఉద్వేగాలు తొలగించి, విద్యార్థి వ్యక్తిత్వాన్ని మరింత బలపరుస్తుంది. విద్యలో మెరుగైన ఫలితాలను సాధించేందుకు యోగా అమూల్యమైన సాధన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సీనియర్ అభ్యసి మాధవరెడ్డి, గ్రామస్తులు ఇంద్రపాల రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

**పాలకుర్తి, సెప్టెంబర్ 18(జనంసాక్షి):** మండలంలోని చెన్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు (క్రీడాకారులకు) ఆ పాంశాల ప్రధానోపాధ్యాయుడు పుస్కూరి రమేష్ గురువారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులురాలు వల్లకొండ ఉమారాణి తన స్వంత ఖర్చు వెచ్చిం చి 20 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులను కొనుగోలు చేసి అందించినట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అంతే అవసరమని గుర్తించిన ఉమారాణి విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శోభ, శ్రీహరి, ఉన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

– పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**ఆత్మకూరు, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గురువారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అధ్యక్షులు శిరంశెట్టి సుమన్ తండ్రి నరసింహారాములు కొద్ది రోజుల క్రితం మృతిచెందగా గురువారం వారి కుటుంబ సభ్యులను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ మాజీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, బిఆర్ఎస్ దామె ర మండల అధ్యక్షులు గండు రాము, బిఆర్ఎస్ ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, దామర మండల వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, మాజీ సర్పంచ్లు మచ్చిక యాదగిరిగౌడ్, సవూరే రాజేశ్వర్ రావు, బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# నిజాయితీతో ఉన్న ఎస్ఓపై అబండాలు వేయడం సబబు కాదు

● **తుడుందెబ్బ మానుకోట జిల్లా అధ్యక్షులు బొల్లి సారయ్య**

**గూడూరు,సెప్టెంబర్18(జనంసాక్షి):** కస్తూరి భా గురుకుల విద్యాలయంలో బుధవారం బియ్యం సరఫరా ఘటనకు కారకులైన వర్కర్స్ సునీత, వినోద, ట్రాక్టర్ డ్రైవర్ వీరన్నలపై చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ మానుకోట జిల్లా అధ్యక్షులు బొల్లి సారయ్య డిమాండ్ చేశారు.గురువారం గూడూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు లింగాల కిరణ్ కుమార్ అధ్యక్ష తన సమావేశం జరిగినది. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా బొల్లి సారయ్య హాజరై మాట్లాడుతూ గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో అనాధ నిరుపేద ఆదివాసి గిరిజన దళితుల పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తు, గత మూడు సంవత్సరాల నుండి కేజీవీపీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ గా వచ్చిన సునీత పిల్లలను మంచి విద్యా ప్రమాణాలతో తీర్చిదిద్దుతూ,జిల్లా,రాష్ట్ర,స్థాయిలో పేరు ప్రఖ్యాతలు,పోటీ పరీక్షలు సంసిద్ధత చేస్తూ,పిల్లలకు బంగారు భవిష్యత్తునిస్తు కోసం పాటుపడుతున్న టువంటి స్పెషల్ ఆఫీసర్ పై కావాలని కొంతమంది ఆమెను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,స్పెషల్ ఆఫీసర్ వచ్చినప్పటి నుండి పాఠశాల సక్రమమైన మార్గంలో నడుస్తూ,పిల్లలు ఇప్పుడిప్పుడే క్రమశిక్షణ భావాలతో కలిగినటువంటి విద్యను అభ్యసిస్తున్న తరుణంలో బియ్యం తరలించరనే అనే వంకతో ఆమె ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని, బియ్యాన్ని తరలించినటువంటి వర్కర్స్ వినోద, సునీత,ట్రాలీ డ్రైవర్ వెంకన్నలపై స్పెషల్ ఆఫీసర్ కు తెలియకుండా స్టోర్ రూమ్ లో వేస్తున్నట్టు



నటించి,గుట్టు చప్పుడు కాకుండా దొంగ చాటుగా 5 కింటాల బియ్యం బస్తాలను, ఇప్పల తండాకు చెందిన వీరన్న ఇంట్లో దాచి పెట్టుకోవడం వెంకన్న వెనకాల ఉన్నటువంటి వర్కర్లను ట్రాలీ డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ జిల్లా కమిటీ పక్షనా డిమాండ్ చేశారు. కొంత మంది కావాలని స్కూలు డిస్టర్బ్ చేస్తున్నారని, ఆ పాఠశాలలోనే పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెదలాలని కోరారు.

# భూపాలపల్లిని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకుండా అవగహన కొరకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంటి పన్నుల వసూళ్లు నూరు శాతం జరగాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలో చిన్నారుల కోసం పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం, ఆడిటోరియం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, ప్రహరి నిర్మాణానికి ప్రతిపాదనలు ఇవ్వాలని ఆదేశించారు.

**బతుకమ్మ, దసరా ఉత్సవాలకు వార్డుల వారిగా ఏర్పాట్లు చేయాలి..**

బతుకమ్మ, దసరా ఉత్సవాలకు వార్డుల వారిగా తగు ఏర్పాట్లు చేయాలని వార్డు అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ఈ నెల 21 నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ సంబరాల్లో మహిళలు బతుకమ్మలు ఆడే ప్రాంతాలను గుర్తించి పారిశుద్ధ్య కార్యక్రమాలు, విద్యుత్ సౌకార్యం కల్పించాలని సూచించారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా ఘాట్ వద్ద ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. 30న జరిగే సద్దుల బతుకమ్మ, 2న జరిగే దసరా వేడుకలకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఏఈ మానస, డిపిఓ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అధికారులు సమర్థవంతంగా
# విధులు నిర్వర్తించండి

విధుల్లో కి తీసుకోవడం జరిగిందని, సంబంధిత వార్డు లో వార్డు అధికారి పాత్ర అత్యంత ప్రధానం అని 2022 లో సి డి ఏం ఏ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం వార్డు అధికారులు కేవలం పన్ను వసూళ్లకే పరిమితం కాదని శానిటేషన్ పెన్షన్ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అంశాల తో వారికి కేటాయించిన వార్డు లో అన్ని అంశాల్లో పట్టు సాధించాలని కమిషనర్ అన్నారు.పన్ను వసూళ్ల లో అనుకున్న తీరుగా పురోగతి లేదని ఆర్ ఐ లు, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు సమన్వయం తో పని చేసి పన్ను వసూళ్ల లో పురోగతి సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, పన్నుల అధికారి రామకృష్ణ, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఆర్ ఓ లు శ్రీనివాస్, షహజాది బేగం తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని
# డైలీవేజ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి

వర్కర్లకు టైమ్ స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని అదేవిధంగా ఇక్కడ కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే పాత పద్ధతి కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో 64 ను మన ఐటీడీఏ పరిధిలో అమలు చేయడం లేదు కదా అని కొంతమంది అధికారులు అనధికారికంగా అనడంలో ఆంతర్యం ఏమిటని ఒకవేళ జీవో 64 ను అమలుపరచనట్లయితే నిధులు ఉన్నప్పటికీ ఆరు నెలల పెండింగ్ వేతనాలు ఎందుకు ఇవ్వట్లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నిన్న మరణించిన శ్రీను కుటుంబంలో ఒకరిని తీసుకోవాలని అదేవిధంగా గత ఐదు ఆరు సంవత్సరాలుగా మరణించిన కుటుంబ సభ్యులను పనిలో తీసుకొని వారికి ఎన్ని సంవత్సరాలుగా ఒక్క పైసా కూడా ఇవ్వకుండా వెట్టి చేయించు కుంటున్నారని, కావున పైరవీలతోటి. లంచాలతో కొత్త కొత్త పేర్లు నమోదు చేసుకొని అసలు వాళ్ళకి అన్యాయం చేస్తున్నారని వెంటనే వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, జీతంతో కూడిన వారాంతపు సెలవులు ఇవ్వాలని, రెండు జతల బట్టలు యూనిఫామ్, గుర్తింపు కార్డులు, వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స్ నాయకులు ఎం నాగలక్ష్మి, జి విజయలక్ష్మి, కమల, జయలక్ష్మి, నాగమణి, సరోజన, సారబాబు లతోపాటు సుమారు 140 మంది పాల్గొన్నారు.

# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం



**గూడూరు,సెప్టెంబర్18(జనంసాక్షి):** వర్షాకాలంలో కాలనుగుణంగా వస్తున్న వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికీ మందులను అందజేయడం జరిగిందని అయోధ్యపురం వైద్యాధికారి డాక్టర్ బి. యమునా తెలిపారు.గురువారం గూడూరు మండలం అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారుమూల ప్రాంతమైన అప్పరాజుపల్లి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అయోధ్యపురం వైద్యాధికారి లో డాక్టర్ యమునా ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో జిల్లా ఎంసీహెచ్ పోగ్రామ్ అధికారి డాక్టర్ సారంగం,ఎం సీహెచ్ డాక్టర్ ఎండీ.షీరాజ్, పిడిఎంఓ డాక్టర్ ప్రతిభ,హెచ్ ఈఓ లోక్య,గణేష్,సర్దార్ బాబు,వైద్యసిబ్బంది,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్‌లో 108, 102 సేవల తనిఖీ

భీమదేవరపల్లి సెప్టెంబర్18( జనం సాక్షి) : భీమదేవరపల్లి మండలంలోని గురువారం ముల్కనూరు పీహెచ్సీలో 108,102 అంబులెన్స్ సేవలను హన్మకొండ జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ తనిఖీ చేశారు. అత్యవసర పరికరాలు మందులు,రికార్డులు పరిశీలించారు. జనవరి,ఆగస్టు వరకు 108 సిబ్బంది 960 ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు.10 మంది సిబ్బందిని అభినందించారు. అత్యవసర సమయాల్లో 30 సెకన్లలో స్పందించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

102 సర్వీస్ ద్వారా గర్భిణులకు హాస్పిటల్ చెకప్‌లకు,డెలివరీ తర్వాత తల్లి, శిశువును ఉచితంగా ఇంటికి చేర్చుతున్నట్టు తెలిపారు.ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ప్రమాదాలు తెచ్చుకోవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఈఎంటి మేకల రవి,పైలట్ కృష్ణంరాజు,సుధాకర్ పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

● **ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సురేష్**



**చిట్యాల సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని ఏబీ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్ అన్నారు .ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు, ఇప్పటివరకు విద్యావ్యవస్థను విద్యార్థులను పట్టించుకోకుండా నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన భోజనం విద్యను అందించడంలో విఫలం అయిందని, ప్రభుత్వ జూనియర్ కాలేజీల సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ,తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వంశీ, సాయి ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంచాలి : ఎమ్మార్పీఎస్



**సారంగాపూర్, సెప్టెంబర్, 18(జనం సాక్షి) :** మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వికలాంగుల వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పోరాటం చేయడం జరుగుతున్నదని అందులో భాగంగా సారంగాపూర్ మండల్ లోని తహసీల్దార్ కార్యాలయము ముట్టడి చేయడం జరిగిందని వికలాంగులు పెన్షన్ దారులు వారి సమస్యపై ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంస్థల నాయకులు వచ్చి తహసీల్దార్ సంధ్యారాణి కి గురువారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సారంగాపూర్ మండల్ అధ్యక్షులు కత్తెరపాక శంకర్,కొలగని రాజు,దశరథ్ వీఎస్పీఎస్ రమేష్ రెడ్డి, దాసరి శేఖర్, విజయలక్ష్మి,కుతడి సాయి రొద్ద గగామణి,కుతడి పోశెట్టి, నాయకులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగదు



**వాజేడు,సెప్టెంబర్18(జనం సాక్షి):** ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పై టిఆర్ఎస్ పార్టీ నాయకుడు సింజంట కంపెనీ మొక్కజొన్న ఏజెంట్ అయిన గూడవర్తి నరసింహుర్తి అనే వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని దీనిని వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు అన్నారు. మొక్కజొన్న ఏజెంట్ గా ఉండి ఏజెన్సీ ప్రాంత రైతులకు నకిలీ మొక్కజొన్న విత్తనాలు ఇచ్చి తీవ్రంగా నష్టానికి గురి చేస్తే రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మంత్రి సీతక్క ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ నిలబడి ఐదు మండలాలలోని 671 మందిరైతుల న్యాయం చేసినందుకు కక్షగట్టి ములుగు జిల్లా కలెక్టర్ పై టిఆర్ఎస్ నాయకుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఏనాడు కూడా రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం జరిగేంత వరకు విశ్రమించకుండా పనిచేసిన ప్రభుత్వం గానీ కలెక్టర్ గానీ లేదని మొక్కజొన్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి రైతులకు నష్టపరిహారం ఇప్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అదే విధంగా ములుగు జిల్లాను అభివృద్ధి దిశగా నడిపిస్తున్న జిల్లా కలెక్టర్ దివాకర్ పై కక్షగట్టి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని వారు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ సమావేశంలో గూడవర్తి నరసింహమూర్తి మాట్లాడుతూ తనకున్న యావదు ఆస్తి అమ్ముకోనైన టిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తాను టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ములుగు జిల్లా కలెక్టర్ పై కక్ష సాధింపు చర్యలు చేపట్టాలని ఆయన పేరును డైరీలో రెడ్ అక్షరాలతో మన పార్టీ రాసుకోవాలని వ్యాఖ్యానించడం సరైన పద్ధతి కాదని తీవ్రంగా ఖండించారు.